



## చిట్కాలు



ఫ్రిజ్‌లో ఆహార పదార్థాలను, కూర గాయలను ఏ మాత్రం ఖాళీ లేకుండా ఇరికించి పెట్టకూడదు. ఫ్రిజ్ లోపల గాలి ప్రసరించేలా కొంత ఖాళీ ఉండేలా చూడాలి.

# భళా పద్మినీ..!



**మహిళలపై జరుగుతున్న నిత్య ఆకృత్యాలను ఎండగట్టడానికి తోలు బొమ్మలనే ఆయుధాలుగా మలచుకొని..ఆట రూపంలో పొందుపరిచి..మౌనంగా పోరాడుతున్న పద్మినీ రంగరాజన్‌పై 'మన తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం.**

### నేపథ్యం...

కర్నాటకకు చెందిన పద్మినీ రంగరాజన్‌కు చిన్నప్పటి నుంచి తోలు బొమ్మలంటే ఎనలేని ఇష్టం. ఆ ఇష్టమే నేడు మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను ఎండకట్టడానికి ఆయుధాలుగా మారాయి. చదువుకునే వయసులోనే చిన్నప్పుడు వాళ్ళ బామ్మ చెప్పిన కథలనే బొమ్మల రూపంలో చిన్న చిన్న ప్రదర్శణలు ఇచ్చేది. ఆవిడ ప్రదర్శనలను తిలకించడానికి ప్రజలు క్యూ కట్టేవారంటే అతిషయోక్తి కాదు. స్కూల్లో ఇచ్చిన ప్రదర్శనలకైతే లెక్కలేనన్ని బహుమతులు..ప్రముఖుల పొగడ్తలు ఆమెను వరించాయి.

పద్మినీ రంగరాజన్‌కు మాత్రం మనసులో ఏదో తెలియని వెలితి.

### ఒక్క సంఘటన..

పద్మినీ రంగరాజన్ కాలేజ్‌కు వెలుతున్న సమయంలో రోడ్డు పైన ఓ పడుచమ్మాయి బిక్షాటన చేస్తూ ఆమె కంటపడింది. ఆ అమ్మాయిని పద్మినీ..పలకరించగా ఆడవారికి చదువెందుకు..? కష్టపడి చదివిస్తే మాకు మీరు ఏం చేస్తారు..??పెళ్ళి చేసుకుని అత్తారింటికి వెళతారు..??? అని వాళ్ళ నాన్న గద్దించి బిక్షాటన చేసి డబ్బులు తీసుకురావాలని హుకుం జారీ చేసాడంట. అప్పటి నుంచి బిక్షాటన చేస్తూ వచ్చిన డబ్బులను వాళ్ళ నాన్నకు ఇస్తున్నాని చెప్పిదంట. ఆ ఒక్క సంఘటన పద్మినీ రంగరాజన్‌ను ఆలోచనలో పడేసింది. ఆడవారు కూడా అందరిలా మనషులే కదా..? మరెందుకంత వివక్ష..? దానిని రూపుమాపడానికి ఏం చేయాలి..? అని ఇంటికి వెళ్ళిన తర్వాత వాళ్ళ బామ్మను సలహా అడిగితే.. ఇప్పుడు నువ్వు తోలు బొమ్మలతో ఇస్తున్న ప్రదర్శనలకు మరి కొంత మెరుగు దిద్ది సమాజంలో ఆడ వాళ్ళు ఎలాంటి

మాత్రం ఎన్నో ఆలోచనలు. కానీ వాటికి ఎలా కార్యరూపం ఇవ్వాలో మాత్రం ఆమెకు తెలువడం లేదు. పద్మినీ రంరాజన్ ఎంఫిల్ చేస్తున్న సమయంలోనే తన భర్త శ్రీనివాసన్ సూచన మేరకు తోలు బొమ్మల మీద ఒక సంవత్సరం పాటు అమ్మాపురంలో రీసెర్చ్ చేసి అందులోని మెలకువలని నేర్చుకుంది. అప్పటి నుంచి అక్కడా ఇక్కడా అని కాకుండా లెక్కలేనన్ని ప్రదేశాలలో (విదేశాలలో) ఆడవారిపై జరుగుతున్న ఆకృత్యాలను తోలు బొమ్మలాట ప్రదర్శనలతో ప్రేక్షకుల కళ్ళకు కడుతుంది.



### అంతా వేస్టే...



ఈ తోలు బొమ్మలను స్వయంగా పద్మినీ రంగరాజనే తయారు చేసుకుంటుంది. ఎక్కడి నుంచో ముడి సరుకును తెచ్చుకుంటుందను కుంటే పొరపాటు. ఈవిడ పనికిరాని న్యూస్ పేపర్లను..అట్టముక్కలను..వాటర్ పెయింట్స్‌ను సేకరించి, వాటితో తయారు చేసుకుంటూ పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరి మీదా ఉందని పరోక్షంగా హెచ్చరిస్తుంది.

### నలుమూలల నుంచి..

పెళ్ళి అయిన తర్వాత అంబర్‌పేటకు మకాం మార్చిన రంగరాజన్ నగరంలో స్ఫూర్తి అనే సంస్థను స్థాపించింది. ఇందులో రంగరాజన్ చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్శితులైన యువత స్వచ్ఛందంగా చేరి..పద్మినీ చేస్తున్న ఉద్యమంలో భాగస్వాములవుతున్నారు.

ఇక్కడ చెప్పుకోవాల్సిన మరో విషయం ఏమిటంటే..కొందరు విద్యార్థులు విదేశాల నుంచి వచ్చి..ఇక్కడే ఉంటూ పద్మినీ..చేస్తున్న ఉద్యమంలో పాల్గొనడం విశేషం.